సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్
మేడ్చల్
శుక్రవారం 9 ఆగస్టు 2024
పేజీలు : 9

# ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

★పర్యావరణ పరిరక్షణలో మొక్కలు ఎంతో ఉపయోగపడుతాయి ★అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 08): పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్ర మంలో భాగంగా గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛదనం -పచ్చదనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మిగతా 2లో

# మీర్‌పేటలో సాధారణ సర్వసభ్య సమావేశం

▶▶20 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు ▶▶ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 08): మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో కమిషనర్, డిప్యూటీ మేయర్ లతోపాటు మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీమంత్రి ,ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ... సుమారు 20కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించుకోవడంతో పాటు సాధారణ పరిపాలన కోసం ఆయా వార్డులలో కార్పోరేటర్లు వారి వారి వార్డులలో అవసరమైన అభివృద్ధి పనులకు సంబంధించి సంబంధించిన వాటికి అని తెలిపారు. అభివృద్ధి పరిగణనలోకి తీసుకొని రూపొందించిన అంశముల ప్రకారం చర్చించి అవే కాకుండా ఇంకా అభివృద్ధికి అవసరమైన పనులకు సంబంధించి, అత్యావసర పనుల గురించి చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్ రెడ్డి, చల్లా కవిత బాల రెడ్డి, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ యస్.ఈ ఆంజనేయ ప్రసాద్, డి.ఈ.ఈ వెంకన్న, ఏ.ఈ.ఈ శ్రీనివాసులు, మేనేజర్ చంద్రప్రకాష్, ఆర్.ఒ చంద్రశేఖర్ రెడ్డి,అకౌంట్స్ ఆఫీసర్ సుహాసిని, ఎలక్ట్రికల్,వాటర్ వర్క్స్,ఇరిగేషన్ మరియు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని విభాగాల రెగ్యులర్ అధికారులు ,ఔట్సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచడం మనందరి సామాజిక బాధ్యత

- రేపటి తరానికి స్వచ్ఛమైన గాలిని ఇవ్వడమే మన లక్ష్యం
- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పటిన స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 4వ రోజు తాండూర్ మండలం అంతారం ఫారెస్ట్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మొక్కలు నాటారు. చదివిన పాఠశాలలో మీకు గుర్తుగా అందరూ మొక్కలు నాటి వాటిని పెద్దగా చేయాలని అన్నారు. వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాదులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులురవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, అడవి శాఖ అధికారులు మమత, వివిధ రేంజ్ అధికారులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అవరోధాలు అధిగమించి.. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేదెన్నటికో..!

▶▶పాత రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలంటూ జోరందుకుంటున్న ప్రచారం ▶▶కులగణన, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, జి.పిల పెండింగ్ బిల్లుల నెపంతో మరింత కాలం స్పెషలాఫీసర్ల పాలన తప్పదా..?
▶▶కులగణన చేయకుండ ఎన్నికలు నిర్వహిస్తే కోర్టును ఆశ్రయించే యోచనలో బిసి సంఘాలు ▶▶జి.పిలకు పాలకవర్గాలు గ్రామాలు, తాండాలలో అభివృద్ధి కుంటుపడి తిష్టవేసిన సమస్యలు ▶▶కాంగ్రెస్ ప్రభుత్వానికి కత్తిమీద సాములా మారిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ




మాడ్గుల మండల ప్రజాపరిషత్ కార్యాలయ సముదాయం

2లో

# మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట సిపిఐ (ఎం.ఎల్ ) మాస్ లైన్ ధర్నా

★ ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి ★ మేడ్చల్ డివిజన్ కమిటి కార్యదర్శి వి.ప్రవీణ్ డిమాండ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఆగస్టు 08)ః ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను తక్షణం అమలు చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మేడ్చల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ (ఏం.ఎల్) మాస్ లైన్ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ గౌతం కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ డివిజన్ కార్యదర్శి వి. ప్రవీణ్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్నా ఆరు గ్యారెంటీలు నేటికీ పూర్తి కాలేదని విమర్శించారు. మిగిలిన వాగ్దానాలను కూడా వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే, ఆటో మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో మెయింటినెన్స్ కోసం సంవత్సరానికి రూ.12,000 లు ఇవ్వాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకోవాలన్నారు. ఆర్టీసీలో పర్మనెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని, వృద్ధులకు వికలాంగులకు నెలకు రూ.4000 పెన్షన్, ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు సంవత్సరానికి 5 లక్షల రూపాయల గ్యారెంటీ కార్డు ఇవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని, పోడు సాగుదారులందరికీ పట్టాలను, సాగు హక్కులను కల్పించాలని, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం నిత్యవసర సరుకులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర అధ్యక్షురాలు డి. స్వరూప, మేడ్చల్ డివిజన్ నాయకురాలు బి. లక్ష్మీబాయి, బి. ప్రభాకర్, మహమ్మద్ అఫ్జల్, మొహమ్మద్ కాజామియా, ఆటో యూనియన్ నాయకులు పి. కృష్ణ ముదిరాజ్, డి. అశోక్, ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## - మండల పరిషత్ కార్యాలయం ముందు కార్మికుల ధర్నా - ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



యాచారం మేజర్ న్యూస్ (ఆగస్టు 08): తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాచారం మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. యాచారం ఎంపిటివో నరేందర్ రెడ్డి క సిఐటి కరోబార్లు వినతిపత్రం అందజేశారు. గురువారం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12, 769 గ్రామపంచాయతీలలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 52,000 మంది గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందికి వేతనాల పేరుతో విడుదల చేసిన సుమారు 150 కోట్లు గ్రాంట్ ను గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లించ చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా పర్మనెంట్ చేసి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. కారోబార్లను రెగ్యులేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమండ్ల అంజయ్య, సిఐటి మండల కార్యదర్శి చంద నాయక్, సిఐటియు కారోబార్ శరణం, హరినాథ్, రాము మహేష్ లింగస్వామి లాలయ్య రమేష్ బుగ్గ రాములు రవి మహేందర్ కృష్ణయ్య సుజాత అందాలు యూనియన్ అధ్యక్షులు బి కృష్ణ నరేందర్ పాల్గొన్నారు.

# అవరోధాలు అధిగమించి.. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేదెన్నటికో..!

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): 2019 జనవరి 25న జరిగిన గ్రామపంచాయతి ఎన్నికల్లో మాడ్గుల మండలంలోని 33జి.పిలకు గాను నాలుగు గ్రామపంచాయతిలు ఏకగ్రీవం కాగా 29 గ్రామపంచాయతిలు, 262 వార్డులకు నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవాలతో కలుపుకొని 18 టీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు, 13 గ్రామపంచాయతిలను కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు కైవసం చేసుకోగా ఒక గ్రామపంచాయతిలో బీజేపి మద్దతు అభ్యర్థినీ, మరో గ్రామపంచాయతిలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. కాగా అప్పటి ప్రభుత్వం అమలుచేసిన రిజర్వేషన్ల ప్రకారం 33 జి.పిలలో 6 స్థానాలు జనరల్, 7 స్థానాలు జనరల్ (మహిళ) రెండు స్థానాలు బిసి జనరల్, 3 స్థానాలు బిసి (మహిళ) 3 స్థానాలు ఎస్సీ జనరల్, 3 స్థానాలు ఎస్సీ మహిళ, 4 స్థానాలు ఎస్టీ జనరల్, 5 స్థానాలు ఎస్టీ మహిళకు కేటాయించడం జరిగింది. వీటిలో గుడితాండ, పల్లెతాండ, పల్గుతాండ, కాశగూడెం గ్రామపంచాయతిలు ఏకగ్రీవం కాగా మిగిలిన 29 గ్రామపంచాయతిలలో అందుగుల, అన్నెబోయిన్‌పల్లి అప్పారెడ్డిపల్లి,చంద్రాయన్‌పల్లి, గిరికొత్తపల్లి, ఇర్విన్, జర్పులతాండ, జయరాంతాండ, మాడ్గుల, నాగిల్ల, నల్లజెర్వు, నల్లవారిపల్లి, నర్సాయపల్లి, పకీరతాండ, రాందుగ్యాల, పల్లెతాండ, కాశగూడెం, పల్గుతాండ గ్రామపంచాయతిలలో అప్పటి టిఆర్ఎస్, ప్రస్తుత బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందారు. అదే విధంగా అంతంపేట, అవురుపల్లి, ఆర్కపల్లి, బ్రాహ్మణపల్లి, కొత్తబ్రాహ్మణపల్లి, ఫిరోజ్‌నగర్, కొల్కులపల్లి, కాట్రగానితాండ, గుడితాండ, కలకొండ, కూభ్యతాండ, సుద్ధపలి, సంద్రాల్లగడ్డ తాండ గ్రామపంచాయతిలలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. నర్సంపల్లిలో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందగా దొడ్లపహాడ్ గ్రామపంచాయతిలో బిజెపి బలపర్చిన అభ్యర్థినీ విజయం సాధించారు. అయితే గత ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డుసభ్యుల పదవీకాలం ఈ యేడాది జనవరి 23తో ముగియగా గత 7 నెలల కాలంగా జి.పిలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. కాగా తెలంగాణలో ఇప్పటికే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ముగిసి స్థానిక సంస్థల ఎన్నికలే తరువాయిగా మిగిలాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నట్లు ఇటీవల ప్రచారం జోరందుకోవడంతో మండలంలోని అన్ని గ్రామపంచాయతిలలో సర్పంచ్‌లు, వార్డుసభ్యులుగా బరిలో నిల్చేందుకు ఆశావాహులు ముమ్మర ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే జనాభా దామాషా పద్ధతిన రిజర్వేషన్లు అమలుచేయాలని గతంలో వివిధ కులసంఘాలు, విపక్ష పార్టీలు డిమాండ్ చేయడంతో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2024 స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణకు ముందు కులగణన పూర్తిచేసేలా అప్పట్లో హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించినట్లు తెలిసింది. అంతేగాకుండ 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బిసి కులగణన పూర్తిచేస్తామని ఆ పార్టీ నేతలు ప్రకటించినట్లు పేర్కొంటూ, వెంటనే కులగణన పూర్తిచేసి జనాభా ప్రాతిపధికన స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్ అమలుచేయాలని బిసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఒకవేళ పాత రిజర్వేషన్ల ప్రకారం ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వాహణకు ముందుకెళితే వెంటనే న్యాయస్థానాలను ఆశ్రయించాలన్న యోచనలో బిసి సంఘాలున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీలలో సైతం వర్గీకరణ పూర్తిచేసి ఆయా వర్గాలకు అనుగుణంగా రిజర్వేషన్ అమలుచేయాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉన్నది. అంతేగాకుండ ఈ యేడాది జనవరిలో పదవీకాలం పూర్తిచేసుకున్న తాజా మాజీ సర్పంచ్‌లు జి.పిలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాకే ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించేలా చూడాలని సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర కమిటి, సర్పంచ్‌ల జాయింట్‌యాక్షన్ కమిటిల సంయుక్త ఆధ్వర్యంలో గవర్నర్, మొదలుకొని ఎన్నికల కమీషన్, పలువురు రాష్ట్ర ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేసిన విషయం విధితమే.గత 7 నెలలుగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్న గ్రామపంచాయతిలలో ఇప్పటికే అభివృద్ధి కుంటుపడి, సమస్యలు తిష్టవేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను తక్షణమే నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉన్నప్పటికి రిజర్వేషన్ల అమలు, ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ , జి.పిలకు పెండింగ్ బిల్లుల చెల్లింపు వంటి అడ్డంకుల కారణంగా మరికొంత కాలం గ్రామపంచాయతిలలో ప్రత్యేక అధికారుల కొనసాగిస్తుందా లేక పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించనుందా అన్నది వేచిచూడాల్సిందే. ఏది ఏమైనా తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వాహణ కాంగ్రెస్ ప్రభుత్వానికి కత్తిమీద సాములా తయారైందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

### బీజేఎంపీ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యుడు నరేందర్‌బాబు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08) : ప్రతి ఒక్కరూ రక్తదానం కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని సాటి మనిషి ప్రాణాలను కాపాడాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యుడు నరేందర్‌బాబు అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలో కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిభిరంలో కార్పోరేషన్‌కు యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. నరేందర్‌బాబు 37 వ సారి రక్తదానం చేయడం విశేషం. అనంతరం వారు మాట్లాడుతూ.. తలసేమియా వ్యాధి గ్రస్తుల కోసం రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడ రక్తదాన శిభిరాన్ని నిర్వహించినా స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు పలువురు నరేందర్‌బాబును ప్రశంసించారు.

# ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

**_మొదటిపేజీ తరువాయి..._** కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులకు పరిసరాలపై అవగాన కలిగి ఉండాలని, పర్యావరణాన్ని సమతుల్యం ఉంచడంలో మొక్కలు ఎంతో దోహదపడుతాయన్నారు. రావిరాల డంపింగ్ యార్డుని అదనపు కలెక్టర్ పరిశీలించి, చెత్త ఎప్పటికప్పుడు సిగ్రేషన్ చేయాలని కమీషనర్‌కు సూచించారు. పాఠశాలకు స్కావెంజర్ సిబ్బందిని నియమించుకుని, వారికి వేతనాలు చెలించాడానికి మున్సిపాలిటీ పాలకవర్గానికి సూచనలు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, కమిషనర్ వెంకట్ రామ్ నాయక్,కౌన్సిలర్లు, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి, ఎరుకల శివకుమార్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 08): స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆమనగల్లు పట్టణంలో గురువారం మెడికల్ ఆఫీసర్ పరీక్షిత్‌నరేంద్ర ఆధ్వర్యంలో గురువారం అంటువ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ బాలుర వసతిగృహం, గిరిజన బాలికల వసతిగృహ విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా, డెంగ్యూ, విషజ్వరాల బారినపడకుండ చేపట్టాల్సిన జాగ్రత్తలను మెడికల్ ఆఫీసర్ పరీక్షిత్ నరేంద్ర విద్రాథినీ, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా వసతిగృహాల విద్యార్థినీ, విద్యార్థులు,ఎంపిహెచ్ఓ తిరుపతిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ వసంత, మున్సిపాలిటి, ప్రభుత్వాసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలకు భక్తులంతా తరలిరావాలి

**★ఈనెల 21 నుండి 23వరకు అమనగల్లు సురసముద్రం చెరువుకట్టపై అమ్మవారి ఉత్సవాలు ★మూడురోజులపాటు నిర్వహించే అమ్మవారి ఉత్సవాలకు భక్తులంతా తరలిరావాలి ★వివరాలు వెల్లడించిన ఆలయకమిటీ చైర్మన్ మొక్తాల బాలమణివెంకటయ్య**





ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 08): ఆమనగల్లు పట్టణ సురసముద్రం చెరువు కట్టపై ఉన్న కట్టమైసమ్మ దేవాలయంలో ఈనెల 21 నుండి 23వరకు కట్ట మైసమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయకమిటి చైర్మన్ మొక్తాల బాలమణివెంకటయ్య, మత్స్యకార సంఘం అధ్యక్షులు ఎర్రవోలు యాదయ్య తెలిపారు. వేదపండితులు నాగభూషణం, శరత్‌చంద్ర, తల్పూరి రామకృష్ణశర్మల మంత్రోచ్చరణల మధ్య మూడురోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ బీసికమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, నేతలు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్సవాలలో భాగంగా ఈనెల 21న ఉదయం 11-30గంటలకు గణపతిపూజ, పుణ్యావాచన, పంచగవ్యప్రాశన బుద్విగ్వరణం, మధ్యాహ్నం 12-30గంటలకు కట్టమైసమ్మ దేవాలయం నుండ ప్రతష్టా వగ్రహం గ్రామ దర్శనం, ఊరేగింపు, కోటమైసమ్మ , సీతలాదేవి (బొడ్రాయి) పోతురాజు దర్శించి కట్టమైసమ్మ ఆలయానికి చేరుట, సాయంత్రం 6-30గంటలకు సర్వతోభద్ర మంటపారాధన, యాగశాల ప్రవేశం, జలాధివాసం, రాత్రి 11-30 గంటలకు 101 కలషస్థాపన, రాత్రి 1-05 గంటలకు అష్టదక్పాలకులు, గ్రా మదేవతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఈనెల 22న ఉదయం 7-30గంటలకు షోడషస్థంభపూజ, స్తాపితాహావనము, మధ్యాహ్నం 12-30 గంటలకు మహాయజ్ఞ పీఠస్థాపన, అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6-30గంటలకు స్థాపితాదేవతా హావనము, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని ఆలయకమిటి చైర్మన్ మొక్తాల బాలమణివెంకటయ్య, మత్స్యకార సంఘం అధ్యక్షులు ఎర్రవోలు యాదయ్య తెలిపారు. అదే విధంగా ఉత్సవాల చివరి రోజు 23న ఉదయం 7-30గంటలకు అంగన్యాస కళాన్యాసములు, అంతరాలయ ప్రవేశము, ఉదయం 11-30గంటలకు కట్టమైసమ్మ దేవత యంత్రప్రతిష్ట మధ్యాహ్నం 12-05గంటలకు మహాదేవ హోమం , మధ్యాహ్నం 2గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని వారు వివరించారు. అమ్మవారి ఉత్సవాల నేపథ్యంలో ఈనెల 20 నుండి 23 వరకు ఆలయం వద్ద ఎలాంటి జీవబలి చేయకుండ నిషేదం విధించడం జరిగినట్లు ఆలయకమిటి చైర్మన్ మొక్తాల బాలమణివెంకటయ్య, మత్స్యకార సంఘం అధ్యక్షులు ఎర్రవోలు యాదయ్య వివరించారు. అదే విధంగా ఈనెల 25న శ్రావణమాస బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకొని కట్టమైసమ్మ దేవత ఆలయానికి సామూహిక బోనాల సమర్పించే కార్యక్రమం ఉంటుందని ఆలయకమిటి చైర్మన్, మత్స్యకార సంఘం అధ్యక్షులు వెల్లడించారు. ఆయా తేదిలలో నిర్వహించే అమ్మవారి ఉత్సవాలకు భక్తులు, మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మొక్తాల బాలమణివెంకటయ్య, ఎర్రవోలు యాదయ్యలు కోరారు.



వివరాలు తెలుపుతున్న ఆలయ నిర్వాహకులు మొక్తాల వెంకటయ్య

# జోరుగా బోడుప్పల్ లో పచ్చదనం- స్వచ్ఛధనం

● పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు ● బోడుప్పల్ కార్పొరేషన్‌లో పచ్చదనం పెంపొందించాలి

● నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్




మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్ట్ 08)ః బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్ల తో పాటు గురువారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ పాఠశాలలో నగరపాలక సంస్థ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు పచ్చదనం, స్వచ్ఛధనం పై ప్రజలకు అవగాహన కల్పించి భాగస్వాములు చేయాలని నగర మేయర్ అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్




లో పరిధిలో జోరుగా కొనసాగుతోందని తెలిపారు.గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు లక్షల సంఖ్యలో మొక్కలు నాటామని, డ్రైనేజీ కాలువలను, రహదారులను శుభ్రపరిచారు.డివిజన్ లలో మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త ప్రవంతి కిషోర్ గౌడ్ లు అధికారులు, కార్పొరేటర్లు, ప్రజలతో కలిసి ఉత్సాహంగా స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్ లోని కాలనీలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, సీజనల్ వ్యాదుల నివారణ, పచ్చదనం మొదలైన అంశాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తే వాతావరణ కాలుష్యం తగ్గి ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం'కార్యక్రమంపై అధికారులు, కార్పొరేటర్లు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, కార్పొరేటర్లు పోగుల నర్సింహ్మారెడ్డి, చీరాల నర్సింహ్మా,మున్సిపల్ అధికారులు, డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ గిరికి.. చెన్నారెడ్డి గురి

● ధారూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో చెన్నారెడ్డి

● ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన నేతగా గుర్తింపు

● చైర్మన్ పదవి చెన్నారెడ్డికే ఇవ్వాలని పార్టీ శ్రేణులు మద్దతు



చైర్మెన్ ధారూర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః వ్యవసాయ మార్కెట్లకు త్వరలోనే పాలకవర్గాలు నియమిస్తామని ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు రిజర్వేషన్ సైతం ఖరారు చేశారు. ధారూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ జనరల్ కావడంతో ఆశావాహులు సీనియర్ నాయకులతో స్పీకర్‌కు అత్యంత సన్నిహితులతో పై రవీలు జరుపుతున్నారు. ఈ తరుణంలో కొందరు బీసీ వర్గాల నాయకులు జెనరల్ వారి



కి ఇస్తే బాగుంటుందని తమ అభిప్రాయాలను వ్యక్తపరున్నారని తెస్తుంది. దీంతో చైర్మన్ గిరి పీఠం ఎవరికి దక్కుతుందోనని ధారూర్‌లో ఆసక్తి నెలకొంది. అయితే చైర్మన్ పదవీ రేసులో మండల పరిధిలోని కేరెల్లి గ్రామానికి చెందిన చెన్నారెడ్డి ముందు వరుసలో ఉన్నట్లు సమాచారం. అయితే తను ఎంతో కాలంగా పార్టీలోనే వుంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడికగా గుర్తింపు తెచ్చుకున్నాడు. గతంలో గ్రామస్థాయిలో గ్రామ అధ్యక్షుడిగా,మండల జనరల్ సెక్రెటరీగా ఉండి పార్టీకి,ప్రజలకు సేవలు అందించాడు. గతంలో గడ్డం ప్రసాద్ కుమార్ మంత్రిగా ఉన్న సమయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇవ్వాలని కోరగా చైర్మన్ పదవి జనరల్ కావడంతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు జనరల్ అభ్యర్థులకు ఇవ్వడం కుదరదని ఎస్సి అభ్యర్థికి ఇచ్చారు. అయితే పార్టీకి ప్రజలకు నిస్వార్థంతో పార్టీ మారకుండా అప్పటి నుంచి ఇప్పటివరకు పనిచేయడంతో వికారాబాద్ శాసన సభ్యుడు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గతంలో పార్టీకి పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామన్న హామితో పార్టీ నాయకుల నోట చెన్నారెడ్డి పేరే వినిపిస్తుంది.

# గ్రామపంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి

● చాలిచాలని జీతాలతో గడుపుతున్న కార్మికులు

● గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

● నెలకు **18000** జీతం అందించాలి ● సిఐటీయు జిల్లా నాయకులు శ్రీనివాస్, బుగ్గప్ప డిమాండ్



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః పంచాయతీ కార్మికులతో వ్యక్తి చాకిరి చేయించడమే కాకుండా చాలీచాలని జీతాలతో సంసారం వెళ్తున్నారని ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మెంటు చేయాలని కనీస వేతనం 18000 అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం పై డిమాండ్ చేసిన సిఐటీయు జిల్లా నాయకులు శ్రీనివాస్ గురువారం తాండూరు మండల ఎంపీడీవో కార్యాలయం ముందు తాండూర్ డివిజన్ పంచాయతీ కార్మికుల సమ్మె నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సఫాయి కార్మికుల సమ్మె బంద్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు అనేక సంవత్సరాలుగా వివిధ పంచాయతీలలో పనిచేస్తూ కనీస వేతనంగాని ఉద్యోగ భద్రత గాని పర్మినెంట్ గాని పీఎఫ్ఈ ఎస్ సౌకర్యాలు గాని ఎటువంటి నోచుకోక గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ వర్కర్ విధానం తీసుకొచ్చి కట్టు బానిసలుగా సమయపాల లేకుండా ఉదయం నుండి రాత్రి వరకు వెట్టి చాకిరి చేయిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని పేర్కొన్నారు ఈమధ్య కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది కానీ ఏడు నెలలు పూర్తయిన పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా అనేక పోరాటాల ఫలితంగా ఈమధ్య పెండింగ్ వేతనాలు 150 కోట్లు రూపాయలు ఇవ్వడం జరిగినది కానీ కింది స్థాయిలో చాలా పంచాయతీలలో కూడా పెండింగ్ వేతనాల గ్రాంట్ రాని పరిస్థితి ఉంది తక్షణమే ఆగిపోయిన పెండింగ్ వేతనాలు మొత్తం చెల్లించాలని జీవో నెంబర్ 51 సవరించాలి మల్టీపర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు సహాయ కార్యదర్శిగా నియమించాలని వివిధ పంచాయతీలలో పనిచేస్తున్న అర్హత గల ఇతర సిబ్బందిని కూడా పర్మినెంట్ చేయాలని గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికీ ఇన్సూరెన్స్ ఐదు లక్షలు రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు దహన ఖర్చులు పదివేల రూపాయల నుండి 30 వేల రూపాయలకు పెంచాలని ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు 10 లక్షల రూపాయల ప్రకటించాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్లు పరిష్కారం చేయాలని అధికారుల వేధింపులు అరికట్టాలి గ్రామపంచాయతీ కార్యదర్శుల వేధింపులు అరికట్టాలని కొన్నారు ఈ కార్యక్రమంలో తాండూర్ మండలం కార్యదర్శి నర్సిములు కిష్టప్ప వెంకటప్ప పెద్దెముల్ మండలం అధ్యక్షులు అంబరప్ప మల్లేశం వెంకటమ్మ నర్సిములు యాలాల్ మండల అధ్యక్షులు హరిప్ షబ్బీర్ లక్షప్ప సాయిలు సరస్వతి శ్యామమ్మ బస్సులో మండల అధ్యక్షుడు శామప్ప లక్ష్మీ వీరేశం చందు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షణ ఉద్యోగులను ఉద్యోగాలు రెగ్యులరైజేషన్ చెయ్యాలి

● ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డికి వినతి పత్రం అందజేత



యాలాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08)ః మండలం కేంద్రంలో విద్య శాఖలో సమగ్ర శిక్షణలో కాంట్రాక్టర్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని జిల్లా శిక్షణ సంఘం అధ్యక్షులు మోహన్ సింగ్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమగ్ర శిక్షల్లో దాదాపు 20 సంవత్సరాలు నుండి విద్యాశాఖలో పనిచేస్తూ చాలీచాలని జీతాలతో పనిచేస్తూ అధికారుల చేతుల్లో వెట్టి చాకిరి చేస్తూ కుటుంబాన్ని అటు పిల్లలను తల్లిదండ్రులను పోషించలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఎప్పటికైనా ఉద్యోగాలు రెగ్యులరైజేషన్ అవుతుందని చిన్న నమ్మకంతో ముందుకు వెళ్తున్నామని దీనిలో భాగంగా 21 రోజులు సమ్మె చేయడం జరిగింది అప్పుడు పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వరంగల్ సభలో మేము అధికారం రాగానే మీ అందరినీ రెగ్యులరైజేషన్ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రస్తుతం ఉన్నటువంటి మంత్రులు ఎవరైతే ఉన్నారో వాళ్లు కూడా చేపట్టినటువంటి నిరాహార దీక్షలో భాగంగా ప్రభుత్వం వస్తే తప్పకుండా మిమ్మల్ని రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు.

# ప్రజలంతా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● ఒక క్లిక్ మీ జీవితాన్నే మార్చేయగలదు

● ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ మధుసూధన్ రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎస్సై మధుసూదన్ రెడ్డి అన్నారు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైమ్,బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు ముఖ్యంగా విద్యార్థులు/మహిళలు పరిచయం లేని వ్యక్తులతో మాట్లాడటంగాని ఓటీపీలు షేర్ చేయడం గానీ అనవసరమైన లింకులు ఓపెన్ చేయడంగాని చెయ్యరాదని హెచ్చరించారు ఒక క్లిక్ మీ జీవితాన్ని మార్చగలదు, అది సురక్షితమో కాదు తెలుసుకోవాలని అన్నారు. సైబర్ నెరగల చేతిలో మోసపోతే 1930 కి,బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి 1098 నంబర్లకు కాల్ చేయాలని తెలిపారు. అత్యవసరమైతే తప్ప 100 కు కాల్ చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జమీల్, మల్లేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన కృష్ణయ్యకు ఘన సన్మానం

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః పోస్ట్ ఆఫీస్‌లో సుదీర్ఘ కాలంగా పోస్ట్ మెన్ గా విధులు నిర్వహించి ఈ నెలలో రిటర్మెంట్ అయినా వడ్డే కృష్ణయ్యకు తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. వారితోపాటు చెంగోలి ఎంపీటీసీ భర్త రాము పాల్గొన్నారు.



కృష్ణయ్యను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## బీజేఎంసీలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి కలెక్టర్ శశాంక



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08) : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నాల్గవ రోజులో భాగంగా కలెక్టర్ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో స్థానిక మేయర్ మద్దెల లత ప్రేమ్‌గౌడ్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా పీ అండ్ టీ కాలనీలోని వై జంక్షన్ వద్ద వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నీటి గుంతలో ఆయిల్ బాల్స్ వదులుట, దోమ లార్వా నశించడానికి టెమిఫాస్ స్ప్రేను వదిలారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం ప్రధాన ఉద్దేశం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకమైన కార్యక్రమంగా భావించకుండా నిత్య జీవితంలో ఓ భాగంగా అలవాటుగా మార్చుకోవాలన్నారు. అలా చేయడం వల్ల మన పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. విద్యార్థి దశ నుంచే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండటం వల్ల మన పరిసరాలను ఎలా ఉంచుకోవాలో కుటుంబ సభ్యులకు వివరించి అవగాహన కల్పిస్తారన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు పరిసరాలపై అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెల్లడించారు. కావున ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర, ఏడవ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, డీఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్‌కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడుగా తైలి మధు ఎంపిక



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-08) : ఏఐవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడుగా తైలి మధు ఎంపికైనట్లు సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల పార్టీ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలో తైలి మధును అధ్యక్షుడుగా, మరో ఇద్దరిని ఆఫీస్ బేరర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలో యువజనుల సమస్యల పై మరింత అధ్యయనం చేసి సమస్యల పరిష్కారం దిశగా పోరాటం చేయాలన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ సమస్య పై యువకులను ఏకం చేసి ఉద్యమించాలని సూచించారు. ఏఐవైఎఫ్ అనుబంధ సంఘంలో పని చేస్తూనే సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం తైలి మధు మాట్లాడుతూ తన పై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మండలంలో యువతి, యువకుల సమస్యల పై అలుపెరుగని పోరాటం చేస్తానన్నారు. యువజనుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పై యువకులను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తూ ప్రజా పోరాటాలకు సంసిద్ధం చేస్తానన్నారు. మండలంలో ఏఐవైఎఫ్‌తో పాటు సీపీఐ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

- అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్
- కందుకూరు మండలం నేదునూరులో ఆకస్మిక తనిఖీ
- ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ప్రతిమా సింగ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 08): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం నేదునూరు గ్రామ పంచాయతీలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. గ్రామంలో తాగునీరు, వీధులు పారిశుద్ధ్యాన్ని తనిఖీ చేశారు. మన ఇంటి చుట్టు పరిసరాలు బాగుండాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తెలంగాణ మోడల్ పాఠశాలను సందర్శించారు. వంట శాలను. వాష్ రూమ్స్ పరిశీలించి, కిచెన్ గార్డెన్ పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, అంగన్‌వాడి అభివృద్ధిని చూసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.సరిత, సీడీపీవో శాంతి శ్రీ, ఎంపీవో గీత, సూపర్ వైజర్ ఇందిర, గ్రామ ప్రత్యేక అధికారి లావణ్య, ఏపీవో రవిందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస వర్మ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## అదనపు బస్సు సర్వీస్‌ను నడపాలి

★ చిత్తాపూర్ గ్రామంలో విద్యార్థులతో కలిసి గ్రామస్థుల నిరసన



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 08) : విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు బస్సు సర్వీస్‌ను నడపాలని డిమాండ్ చేస్తూ గురువారం చిత్తాపూర్ గ్రామంలో విద్యార్థులతో కలిసి గ్రామస్థులు నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు రావుల జంగయ్య పాల్గొని మాట్లాడారు. ఉదయం వేళల్లో అదనపు బస్సు సౌకర్యం లేకపోవడం వలన గ్రామస్థులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉదయం 7 గం.30 ని.లకు రాచకొండ, తిప్పాయిగూడకు వచ్చే ఆర్టీసీ బస్సు ఆ గ్రామాల విద్యార్థులకు, ప్రయాణికులకే సరిపోతుందని, చిత్తాపూర్ గ్రామం వరకు వచ్చే సరికి విద్యార్థులు, బస్సులో ఎక్కలేని పరిస్థితి ఉందన్నారు. కావున ఉదయం వేళలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు బస్సును నడపాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదివరకు ఉదయం 8గంటలకు చిత్తాపూర్ నుండి కోఠి వరకు నడిపిన ఆర్టీసీ బస్సును వెంటనే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు భద్రయ్య, పెద్దిరాజు, జిలమోని శర్మేష్, రమేష్, రాకేష్, ఉదయ్, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంవిఎస్ఆర్ఈసీ కళాశాలలో ఘనంగా ప్రారంభమైన 2024 క్రీడల పోటీలు




బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 08): నాదర్గుల్లో ఉన్న ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో అథ్లేమా 2024 క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్లో ఎం వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆగస్టు 8, 9 తేదీల్లో జరగనున్న కళాశాల స్థాయి క్రీడలు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబాట్ క్రీడలో అంతర్జాతీయ మెడల్ గ్రహీత ప్రముఖ క్రీడాకారిణి తక్కడపల్లి ప్రతిభ హాజరయ్యారు. తక్కడపల్లి ప్రతిభ మాట్లాడుతూ.... రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి మహిళలు పురుషులు క్రీడాకారులు జట్లుగా తరలివచ్చారని వారందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ మెంబర్ మరియు ఎం వి ఎస్ ఆర్ కళాశాల సాంస్కృతిక కార్యక్రమాల అధ్యక్షురాలు హిరణ్మయి మెంబర్లు సాగరిక, ఉమాదేవి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయ గుంటూరు లతో కలిసి ప్రతిభ తక్కడపల్లి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తను గ్రామీణ ప్రాంతం నుండి అతి తక్కువ సదుపాయాలతో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణిగా ఎదిగానని అన్నారు. మాటూరు వెంకట సుబ్బారావు కళాశాలలో చక్కని సాంకేతిక విద్య ప్రాంగణ నియామకాలతో పాటు క్రీడా అవకాశాలు కల్పించడం విద్యార్థుల అదృష్టం మని ఇలాంటి అవకాశాలతో జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమ ప్రారంభానికి వివిధ కళాశాల నుండి వచ్చిన జట్లతో పాటు యన్నిసి విద్యార్థుల కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హిరణ్మయి మాట్లాడుతూ..విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహించాలనే సంకల్పంతో సొసైటీ చైర్మన్ పివిఆర్ కశ్యప్, సెక్రటరీ డాక్టర్ కేపీ శ్రీనివాసరావు, సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో కళాశాలలో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడానికి ప్రోత్సహిస్తున్నామని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలలో అథ్లేమా 2024 పేరుతో రెండు రోజులపాటు నిర్వహించే ఆటలలో క్రికెట్ ఫుట్బాల్ వాలీబాల్ బాస్కెట్బాల్ కబడ్డీ త్రో బాల్ బ్యాడ్మింటన్ లాంటి అవుట్ డోర్ ఆటలు టేబుల్ టెన్నిస్, చెస్, క్యారమ్స్ లాంటి ఇండోర్ గేమ్స్ ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం ముగింపు కార్యక్రమానికి క్రీడాకారుడు మరియు ఫిఫా లెవెల్- 2 సర్టిఫైడ్ కోచ్ పిఎస్ సంతోష్ పాల్గొని విజేతలకు బహుమతులు బహుకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్వోడీలు బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల గూర్చి విద్యార్థులకు అవగాహన...



మణికొండ, మేజర్ న్యూస్(ఆగస్టు 08): మణికొండ మున్సిపల్‌లోని పలు కాలనీలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం మణికొండ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌లోని 18,19వ వార్డులోని మణికొండ హైస్కూల్ యందు సీజనల్ వ్యాధులు గురించి అవగాహన, 11వ వార్డులో ఉన్న నాలా యందు ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పలువురు మాట్లాడుతూ ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని దోమలను నివారించినట్లయితే చాలా వరకు రోగాలను దరి చే రకుండా చూడావచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, ఎఈఈ.సంజయ్, మున్సిపల్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ్ కుమార్తె పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి సబితా రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 08):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో విధులు నిర్వహించే సాక్షి విలేఖరు పి.లక్ష్మి శ్రావణ్ కుమార్ దంపతుల కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకల్లో హాజరైన మాజీమంత్రి సబితా రెడ్డి.సాక్షి దినపత్రిక విలేఖరి శ్రవణ్ కుమార్తె చార్విక మొదటి పుట్టినరోజు సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ఆశీర్వదించి, ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి శ్రావణ్ కుమార్ దంపతులు కుమార్తె నూరేళ్లు దినదిన ప్రవర్ధమానం అవుతూ ఎదగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, పాత్రికేయులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# మావత్వం చాటుకుంటున్న మర్పల్లి నాయకులు

- పేదలకు ఆర్థిక సహాయం అందివ్వడంలో ముందు.
- పేదలకు పంచడంలో ఆనందం.
- సంపాదనలో సహాయం ఎంతో ముఖ్యం.



రామేశ్వర్‌లు అందిస్తున్న ఆర్థికసహాయం



మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు08); తాను ఎ8ంత సంపాదిస్తే ఎముంది సంపాదించిన దాంట్లో కొంత పేద సాదలకు పంచిన దానిలో ఉన్న ఆనందం ఎందులో లేదనేది నానుడి,మర్పల్లి నాయకులు పేదలకు సహాయ సాకారాలు ఇందివ్వడంలో ముందుండడంపలువురికి ఆదర్వంగా నిలుస్తూన్నారనే చెప్పాలి.ఎవ్వరు మరణించిన కొండల్‌రెడ్డి మండల0లోని ప్రతి గ్రామ పేదలకు తనవంతుగా అంత్య క్రియలకు అందివ్వడం గమనార్హం.ఇక మర్పల్లికి చెందిన ఎం .రామేశ్వర్ తన వంతుగా పేదలకు అంత్యక్రియలతో పాటు మరే ఇతర కారానాల వలననైనా సహాయం అందివ్వడంలో ముందుండడం పలువు ప్రశంశిస్తూన్నారు. ఇక మాజీ జడ్పీటీసి కూడా తన వంతుగా పేద సాఆదలకు ఆర్థిక సహాయం అందివ్వడంలో ముందుడడం ఎంతో గర్వంచదగ్గ విషయమనీ పలువురు మండల ప్రజలు కొని యాడుతున్నారు.ఇక బాజాపా నాయకులు ఎదగుతూ తమ వంతుగా తనతో పాటు ఇతర నాయకులతో ఆర్థికంగా ఆదుకోవాలనే తపనఎంతో ముఖ్యమైనదనే చెప్పాలి.మర్పల్లి గ్రామానికి చెందిన దూదేకుల ఇబ్రాహాం ఇటీవల బైకు యాక్సీడెంట్‌లో మరణించగా అతి పేద కుటుంబమైనా ఇబ్రాహీంకు ఇద్దరు చిన్న చిన్న ఆడ కూతుర్లు ఉండడంతో గ్రామ ప్రజలు కన్నీటి పరింత మైనారు. ఇబ్రాహీం అందరితో కలసి మెలసి ఉండేవాడనీ అకస్మాత్తుగా తమను వదిలి వేయడంతో మిత్రులు సైతం శోకసముద్రంలో మునిగటారు.ఇంతటి పేదవారనీ వెంటనే రామేశ్వర్ తన వంతుగా10 వేల ఆర్థిక సహాయం అందివ్వగా,మాజీ జడ్పీటీసి పి.మధూకర్ తన వంతుగా 10 వేలు అంధించారు. ఇక బాజాపా నాయకులు మల్లేశ్‌యాదవ్ తమ వంతుగా వికారాబాద్ జిల్లా బాజాపా నయకులను డాక్టర్ రాజాశేఖర్ చేతుల మీదుగా 5000 వేలు అందించారు. ఇలా ఒక్కోరుగా తమ వంతుగా సహాయ సాకారాలు అందివ్విడంలో మర్పల్లి నాయకులు ముందుంటున్నారనీ పలువురు ప్రశంశిస్తూన్నారు.కొందరు ఎంత సంపాదించినా ఇంక కావాలంటూ సంపాదననే తమ జీవిత లక్ష్యమనీ సంపాదిస్తూ పోతుంటారు. కాని తము సంపాదించిన దానిలో కొంత పేదలకు ఇచ్చిన ఆనందం మరే దేనిలో లేదనే ది కొందరు చాటుకుంటున్నారు.;స్వంతలాభం కొంత మానుక తోటివారికి సహాయ పడవోయ్;; అన్న గుర్జాడ అప్పారావు అన్న సూక్థి అందరు మరుచినట్లున్నారనీ అది కొందరికే జ్ఞాపకం ఉన్నట్లు ఉందనీ కొందరు పేర్కోనడం గమనార్హం.



రాజశేఖర్‌లు అందిస్తున్న ఆర్థికసహాయం

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- స్వచ్ఛదనం, పచ్చదనం అందరి బాధ్యత
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడి

యాలాల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రములోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు ఏదైన ఆరోగ్య సమస్యలు తలెత్తే మెరుగైన వైద్యం అందించేట్లు చూడాలని, సూచించారు. మలేరియా, టైఫాయిడ్ డెంగ్యూ వంటి విషజ్వరాల లక్షణాలు విద్యార్థులకు తెలిసే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచనలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డిఆర్డిఓ శ్రీనివాస్ తహసీల్దార్ అంజయ్య, ఎంపీడీవో పుష్పలీల, ప్రిన్సిపాల్ మంగమ్మ, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి యాలాల మాజీ జెడ్పిటిసి సిద్రాల, శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్, జక్కేపల్లి మొగులయ్య, తిమ్మాయిపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్య, వైద్య, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్‌తో పేద ప్రజలకు ఎంతో మేలు

- నిధులకు లోటు లేదు
- ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను అందజేసిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 08)ః పేద ప్రజలు అనారోగ్యానికి గురై నప్పుడు పెద్ద పెద్ద ఆస్పత్రులలో చికిస్థలు పొందడానికి ముఖ్యమంత్రి సహాయ నిధులు ఎంతగానో మేలు చేకూరుతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నిధులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం నాడు తాండూరు టౌన్ తో పాటు వివిధ మండలాలకు చెందిన 197మంది లబ్ది దారులకు చెక్ లను పంపిణీ చేశారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. పేద ప్రజలు ఎలాంటి ఇబ్బందులూ పడకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కి నిదులు కొరత లేదని ఆయన అన్నారు. తాండూరు ఎమ్మెల్యేగా తాను గెలుపొందిన తర్వాత ఎంతో మందికి సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిబ్బందిని సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్మన్ స్వప్న, మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి, సొసైటి చైర్మన్లు రవి గౌడ్, సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు దరాసింగ్, అబిబ్ లలా, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రాహుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో చేయూత

- ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



చెక్కులు అందజేస్నున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 08) : సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో ఆర్థికంగా చేయూత నిస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన బాబు రావు గౌడ్‌కు 34వేలు, బీరం యాదగిరికి 25,500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం తన నివాసంలో ఘట్‌కేసర్ మండల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బైనగారి నాగరాజుతో కలసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో ఊరటను ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గ్యార రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు కుర్రి ఆనంద్, మాజీ వార్డు సభ్యులు ఎరుకల దుర్గరాజు గౌడ్, నాయకులు కోళ్ళ యాదగిరి, పోలగోని రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



తిరుపతిరెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 8): సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. గురువారం తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పెద్దనందిగామ, హస్నాబాద్, పర్సాపూర్, చిట్లపల్లి తదితర గ్రామాల మాజీ సర్పంచ్‌లు సంజీవరెడ్డి, బి.పకీరప్ప, సయ్యద్ అంజద్, వెంకట్‌రెడ్డి, నాయకులు నర్సన్‌గౌడ్, జీ.రాంరెడ్డి తదితరులు హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

# ఆరోగ్యం, పరిశుభ్రం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

- సిడిఏంఏ అడిషనల్ డెరైక్టర్ శ్యామ్సన్



డైరెక్టర్ శ్యామ్సన్‌కు స్వాగతం పలుకుతున్న విద్యార్థినిలు

వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః విద్యార్థుల ఆరోగ్యం పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిడిఏంఏ అడిషనల్ డైరెక్టర్ శ్యామ్సన్ అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్‌తో కలిసి సంఘం లక్ష్మీబాయి పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ... వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అలాగే కుక్కల బెడదపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, స్థానిక నాయకులు వెంకట్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత : మాజీ వైస్ ఎంపిపి రాజేష్‌పటేల్





కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఆగష్టు 08 ) : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత అని మాజీ వైస్‌ఎంపిపి రాజేష్‌పటేల్ అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రంలో యుపిఎస్ పాఠశాలలో ప్రదానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి ఆద్వర్యంలో బదిలిపై వెళ్ళిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం మాజీ వైస్‌ఎంపిపి రాజేష్‌పటేల్, వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధన అందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో , శ్రద్దగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకరావాలని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోదించిన పాఠ్యాంశాలను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తమ ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. బదిలిపై వెళ్ళిన ఉపాధ్యాయులు ఉషశ్రీ, శివలింగమ్మ, సరిత,లను శాలువ పూలమాలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపద్యాయులు, రంగనాథ్, శ్రీదర్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్, ప్రశాంతి, రాదకృష్ణ, సుదాకర్‌గౌడ్, అమ్మబడి కోఆర్డీనేటర్ అనిత, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు అమ్మపాలు అమృతం : సీడీపీవో శాంతిశ్రీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 08):పుట్టిన పిల్లలకు అమ్మపాలు అమృతం లాంటివని సీడీసీవో శాంతిశ్రీ అన్నారు. గురువారం కందుకూరు మండలం నేదునూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్ వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల భాగంగా అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీడీపీవో, ఎంపీడివో బి.సరితలు పాల్గొని మాట్లాడుతూ..బిడ్డ పుట్టిన గంటలోపు వచ్చే పాలు ముర్రపాలు అంటారని, తల్లిపాలలో వ్యాధినిరోధక శక్తి అధిక ఉంటుందన్నారు. మంచి పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు.పిల్లల ఎదుగుదలకు తల్లిపాలలో ప్రోటీన్లు, విటమిన్లు అందుతాయన్నారు. 'డబ్బా పాలు వద్దు, తల్లి పాలు ముద్దు' అని తెలిపారు. బిడ్డకు 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 2 సంవత్సరాల వరకు కొనాగించాలని తెలిపారు.అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పాలు, గుడ్లు, బియ్యం, పప్పు బాలామృతం క్రమం తప్పకుండా తీసుకెళ్ళి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి లావణ్య, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, సూపర్ వైజర్ ఇందిర, అంగన్వాడి టీచరు యశోద, సుమతి, భారతమ్మ, షాజహాన్, సరస్వతి, కిషోర బాలుర తల్లులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి

★ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి ★ సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 08) : గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించి, రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. ఈ సమ్మెలో సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ పాల్గొని మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ కార్మికులు నిరంతరం శ్రమిస్తున్న వారికి నెలనెలా వేతనాలు ఇవ్వకుండా కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని విమర్శించారు. కార్మికులకు ఆరు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాల పేరుతో విడుదల చేసిన రూ.150 కోట్లు గ్రాంట్ ఇప్పటికి గ్రామపంచాయతీలలో జమ కాలేదని అన్నారు. ఆ నిధులను వెంటనే జిపిలో జమ చేసి కార్మికులకు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు చెల్లిస్తామన్న హామీని అమలు చేయాలని అన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్‌లను గుమస్తాలను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, ప్రమాధ భీమా రూ. 5లక్షలు పథకాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు జాపాల జగన్, సురేష్, హిరలాల్, కుమార్, సాలమ్మ, సుజాత, నర్సమ్మ, రోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎనుముల తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-08) : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ ఎనుముల తిరుపతి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి గురువారం తిరుపతి రెడ్డి ఇంటికి స్వయంగా వెళ్లి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతన్న మంచి మనసున్న మనిషి అని తన పై ఉన్న అభిమానాన్ని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అన్న చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు ప్రశాంతంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీఓ కార్యాలయం ముందు నిరసన



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు-08) : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియూ ఇచ్చిన ఒక్క రోజు సమ్మెలో భాగంగా గురువారం అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిషత్ కార్యాలయం ముందు కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏర్పుల నర్సింహా ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన కోరారు. కారోబార్, బిల్ కలెక్టర్ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలకు ప్రత్యేక గ్రాంట్ కెటాయించాలని, పిఆర్‌సిలో అర్హులైన వారిని గుర్తించాలని అన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. జీఓ నెంబర్ 51ను సవరించి విధి నిర్వాహణలో ప్రమాదం జరిగి మరణించిన వారికి పది లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, సిబ్బందికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, చనిపోయిన వారి దహన సంస్కారాలకు రూ.10 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల పర్యవేక్షణ అధికారి విజయలక్ష్మీకి వినితి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, చంద్రయ్య, హంసమ్మ, మల్లయ్య పాల్గొన్నారు.

## ఉమ్మడి మండలానికి శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ రాక



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఆగస్టు 8 ) : మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణి కార్యక్రమానికి షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరవుతున్నట్లు కాంగ్రెస్ మండల కమిటి ఉపాద్యక్షులు కనకమామిడి అంజయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీప్రజా ప్రతినిధులు, యువకులు పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## 20 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 08): దాదాపు పది లక్షల రూపాయలు 20 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు.మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లెలగూడ క్యాంప్ కార్యాలయంలో గురువారం సుమారు పది లక్షల రూపాయలు 20 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ ఏ. భూపాల్ రెడ్డి,బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి,లబ్ధిదారులు కార్పొరేషన్ కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వట్టినాగులపల్లిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : కుమ్మరి చంద్రశేఖర్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08) : వట్టినాగులపల్లిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని స్థానిక నాయకుడు కుమ్మరి చంద్రశేఖర్ అన్నారు. గురువారం వట్టినాగులపల్లి మార్కెట్ ప్రాంతంలో వీధి దీపాలు వెలుగక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతుండటంతో కుమ్మరి చంద్రశేఖర్ ఈ విషయాన్ని తెలుసుకొని మున్సిపల్ అధికారులకు వివరించారు. ఈ మేరకు అధికారులు స్పందించి వీధిదీపాలకు మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా కుమ్మరి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా సత్వరమే పరిష్కరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బాపన సాయి, మున్సిపల్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

★నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

★టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 08): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తోపాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింట పారిజాత నర్సింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డి గిరిజన ప్రవర్తమానం అవుతూ మరికొన్ని సంవత్సరాలు తన జీవితాన్ని కొనసాగించాలని పారిజాత అన్నారు.కార్పొరేషన్ కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి, వినోద్ నాయక్, రామ్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు ప్రభుత్వ ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించాలి

● రాష్ట్ర ప్రజారోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్ డా: రవీంద్ర నాయక్





మేడ్చెల్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్(ఆగస్ట్ 08)ః ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు ప్రభుత్వ ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించాలని రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. రవీంద్ర నాయక్ పేర్కొన్నారు.గురువారం సుచిత్ర, కొంపల్లి రోడ్డులోని పైప్‌లైన్ రోడ్డులో ఉన్న మిడియోన్ అనే ప్రైవేట్ ఆసుపత్రిని రాష్ట్ర ప్రజారోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. రవీంద్ర నాయక్, ఆకస్మికంగా సందర్శించారు. ప్రైవేట్ హెల్త్‌కేర్ సంస్థలపై ఆయన చేసిన సమీక్షలో భాగంగా ఆకస్మిక తనిఖీ చేసారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామి తో కలసి రోగనిర్ధారణ సేవలు, ఔట్ పేషెంట్ ఎమర్జెన్సీ వార్డులు, లేబొరేటరీ ప్రమాణాలు, రోగి హక్కుల, ఫిర్యాదు ఫారమ్‌లు, అందించిన ఆరోగ్య సేవల జాబితా నాణ్యత, లైసెన్స్, అక్రిడిటేషన్ ఫైర్ సర్టిఫికేషన్‌తో సహా భద్రత, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నాణ్యత రోగి భద్రత కోసం ఆసుపత్రి నమోదు అంశాలను తనికీ చేశారు .ఆసుపత్రి యాజమాన్యాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఖచ్చితంగా పాటించడంపై డాక్టర్: రవీందర్ నాయక్ సూచనలు అందించారు. ప్రభుత్వ ప్రైవేట్ హెల్త్‌కేర్ సౌకర్యాలు నాణ్యతతో కూడిన ఉన్నత ప్రమాణాలను నిర్వహించేలా ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఆయన అన్నారు. మధ్య తరగతి దిగువ ఆదాయ కుటుంబాలకు చెందిన రోగులను ఆదుకోవాలని, వారి ఆర్థిక పరిస్థితితో సంబంధం లేకుండా మెరుగైన వైద్యం అందుబాటులో ఉండేలా చూడాలని ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు.

# పరిగి కోర్ట్ ఏజీపిగా చెలిమిళ్ళ

● బాలముకుందంకు సన్మానం

● కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్



బాలముకుందంను సన్మానిస్తున్న గిరిజన నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08)పరిగి కోర్ట్ ఏజీపిగా నియమితులైన చెలిమిళ్ళ. బాలముకుందం ముదిరాజ్ ను కుల్కచర్ల మండల కేంద్రంలో గిరిజన నాయకుడు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,యువ నాయకుడు రవి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్,జేఏసీ గాంగ్యా నాయక్, మాజీ సర్పంచ్ సతీష్ నాయక్, సీనియర్ నాయకులు లాలు నాయక్, రవిలాల్, రఘు, నిలియనాయక్, రవి, గోపాల్, వీరు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మెదడువాపు నివారణకు జేఈ వ్యాక్సినేషన్ తప్పనిసరి

●పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.




బంధం కుంటలో దోమల నివారణకు అయిల్ బాల్స్ వేస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 08) : మెదడువాపు నివారణకు జేఈ వ్యాక్సినేషన్ తప్పనిసరి అని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి పేర్కొన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెదడు వాపు వ్యాది టీకాల కార్యక్రమాన్ని గురువారం చైర్మన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా బ్రెయిన్ ఫీవర్ అని పిలిచే జపనీస్ ఎన్సెఫాలిటిస(జేఈ) దోమ కుట్టడం ద్వారా వ్యాపిస్తుందన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు విద్యార్థులందరూ టీకా వేసుకోవాలన్నారు. అనంతరం స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా అన్నోజిగూడ ఇంద్రానగర్ కాలనీలోని బంధం కుంటలో దోమల నివారణకు అయిల్ బాల్స్ వేశారు. సీజనల్ వ్యాధులు, విధి కుక్కల నియంత్రణా పై ఇంటింటికి తిరుగుతూ డోర్ స్టిక్కర్ లను అతికిస్తు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్లు మెట్టు బాల్‌రెడ్డి, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, వైద్యురాలు అనిత, వైద్య సిబ్బంది మంగమ్మ, ఉపాధ్యాయులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలి

● ప్రమాద బీమా 20 లక్షలు ఇవ్వాలి

● సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్. మహిపాల్



నిరసన తెలుపుతున్న కార్మికుల

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08)ః రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ కార్మికు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటి యు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ అన్నారు. గురువారం వికారాబాద్ ఆర్డిఓ కార్యాలయం ముందు ఆందోళనకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు 26వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ప్రమత భీమా 20 లక్షలు ఇవ్వాలని గుర్తింపు కార్డు సౌకర్యం కల్పించాలన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గా సిఐటియు గా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. సమస్య పరిష్కరించనిచో స్పీకర్ ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ ల ముట్టడిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నయూనియన్ నాయకులు శ్రీశైలం, అశోక్, పెద్దారెడ్డి, ప్రవీణ్, నరసింహులు, అనంతయ్య, రవికుమార్, నారాయణ, బాలయ్య, లక్ష్మణ్, బాలకృష్ణ, శ్రీనివాస్, మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం శక్తితో అభివృద్ధి చెందాలి

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



నూతన షాపును ప్రారంభిస్తున్న ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః యువత స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల కేంద్రంలోని రవిలాల్ బ్రదర్స్ అమ్మ భవాని మొబైల్స్, ఎలక్ట్రానిక్స్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు సురేందర్ గౌడ్, కుమ్మరి స్వామి, గోపాల్ నాయక్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, జెట్టిగల వెంకటయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టించాలి



అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ టీచర్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని ప్రధానోపాధ్యాయురాలు నవనీత, అంగన్వాడి టీచర్ మల్లమ్మ అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని గోప్యనాయక్ తండాలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లి పాలు పట్టడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి గర్భిణులు, బాలింతలకు వివరించారు. అలాగే బిడ్డకు 6 నెలలు పూర్తయ్యే వరకు కేవలం తల్లి పాలు మాత్రమే తాగించాలని, ఇతర ఎలాంటి పానీయాలు పెట్టకూడదని సూచించారు. తల్లి పాలు ఆవశ్యకతను తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ



ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 8): సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు, కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తిరుపతిరెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయిలు, దస్తప్ప, అంజి, అశోక్, మల్లేశ్, రమేశ్‌బాబు, నితిన్, ప్రవీణ్, మొగులప్ప, సిద్దు, ప్రవీణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాసానికి వేళాయె

- అస్తగతం కానున్న పీర్జాదిగూడ కార్పొరేషన్
- ఎత్తులను చిత్తుచేసిన కాంగ్రెస్




మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి పై కాంగ్రెస్ కార్పొరేటర్లు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై శుక్రవారం ప్రత్యేక సమావేశం జరుగనుంది. గత నెలలో నగర మేయర్ వెంకట్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించి జిల్లా కలెక్టర్ కి నోటీసు అందజేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అవిశ్వాసం తీర్మానంపై బలనిరూపణకు శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. దీనికి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వేదికగా ప్రత్యేక సమావేశం కోసం ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. అవిశ్వాస తీర్మానం కలెక్టర్‌కి అందించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు విదేశీ క్యాంపుల్లో ఏర్పాటు చేసిన విడిదిలో సేదదీరుతున్నారు. బలపరీక్ష సమయానికి వారంతా సమావేశ స్థలికి చేరుకోనున్నట్లు సమాచారం. పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో మొత్తం 26 డివిజన్లు ఉండగా గతంలో అందరు కార్పొరేటర్లుఅధికార పార్టీగా ఉన్న బీఆర్ఎస్ లో కొనసాగారు. కాగా గత ఎనిమిది నెలల క్రితం రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడంతో పరిస్థితులు ఒక్కసారిగా తారుమారయ్యాయి. స్థానిక సంస్థలను ఎలాగైనా హస్తగతం చేసుకోవాలన్న అధికార పార్టీ ఎత్తులు, పై ఎత్తులతో ఎట్టకేలకు బలం, బలగం పెంచుకుని పీర్జాదిగూడ మేయర్ పై అవిశ్వాసానికి తెరలేపింది. ఇటీవల బోడుప్పల్ కార్పొరేషన్ సైతం అష్టగతం చేసుకోగా, ప్రస్తుతం పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీకి 21 మంది కార్పొరేటర్లు మద్దతు తెలుపుతుండగా బీఆర్ఎస్ లో కేవలం ఐదుగురు మాత్రమే మిగిలారు. దీంతో పీర్జాదిగూడ బల్దియా పాలన ఎట్టకేలకు హస్తగతం కావడం ఖాయంగా కనిపిస్తోంది.

# జల్ పల్లి పరిశుభ్రతే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలి

- మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి






జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 08):జల్ పల్లి మున్సిపాలిటీ పరిశుభ్రతే ప్రధాన లక్ష్యంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి అన్నారు.స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా నాలుగవ రోజు మున్సిపల్ పరిధిలో డెంగ్యూ మలేరియాపై ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు,ఆశా వర్కర్లతో కలిసి కమిషనర్ పాఠశాల సమావేశంలో ఐఈసి ప్రచారం నిర్వహించారు.ఆరోగ్య కార్యకర్తలతో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలకు అవగాహన కల్పించి,వార్డు పరిధిలో వైద్య ఆరోగ్య సిబ్బందిచే అన్ని గృహములకు ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వరం సంబంధిత కేసులు గుర్తించి,ఇంటెన్సీవ్ క్లీనింగ్, యాంటీ లార్వా ఆక్టివిటీ ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టారు.నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో స్ప్రే ఫాగింగ్ చేపట్టి,ఇళ్లలో నీరు నిల్వ ఉన్నచోట దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయించారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వీధి కుక్కలను అనిమల్ బర్త్ కంట్రోల్ కు తరలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సి సీ రోడ్ల పనులలో నాణ్యత ఉండాలి



శివ నారాయణపురంలో సిసి రోడ్లు ప్రారంభం
**0804** వైకుంఠపురం కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులు.

బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 08): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ వైకుంఠాపురం కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులలో నాణ్యత ఉండాలని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ తోపాటు ప్రజాప్రతినిధులు తో కలిసి కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సిసి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు వాడాలని పేర్కొన్నారు. అదేవిధంగా 22వ డివిజన్ లో సాయి ప్రభు, శివ నారాయణపురం కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించి స్వచ్ఛతను పచ్చదనం కార్యక్రమం భాగంగా జెసిబి లో చెత్త తొలగించే పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ కోశాధికారి సురేంద్ర కలిసి వచ్చిన అతిథులను శాలువలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ లిక్కీ మమత కృష్ణారెడ్డి, సునీత శ్రీకాంత్ గౌడ్,పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శిక్షణలో బీఓఏసీ ట్రాక్ ఎంతో కీలకం

- రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అబిలాష్ బిస్త్



గండిపేట్, మేజర్న్యూస్ (ఆగస్టు 08) : పోలీసు శిక్షణలో మహిళలకు బ్యాటిల్ అబ్‌స్టాకుల్ అస్సాల్ట్ కోర్స్ ట్రాక్ ఎంతో కీలకమని తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ వ్యాఖ్యానించారు. గురువారం బీఓఏసీ ట్రాక్ కోర్సును విశ్వంభర గ్రౌండ్‌లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ మాట్లాడుతూ.. పోలీసు శిక్షణలో ఉన్న 860 మంది మహిళా కానిస్టేబుళ్లకు మెరుగైన యుద్ధ విద్యలు, మెళకువలు, శత్రువులను ఎదుర్కొనే శక్తిని ఈ కోర్సులో నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనీస్ డెమో ద్వారా అన్ని ఓపిటికల్స్ ప్రదర్శించా రు. ఈ మేరకు అధికారులను డైరెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జేడీ డీ.మురళీధర్, ఐపీఎస్ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సి.నర్మద, అసిస్టెంట్ డైరెక్టర్ పీటీసీ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, కేవీఆర్ కే.ప్రసాద్, జి.వెంకటరావు, రమణ, భూపాల్, వీ.శ్రీనివాస్, శ్రీదేవి, డాక్టర్ రమాదేవి, ఇండోర్, ఔట్‌డోర్ ఫ్యాకల్టీ సభ్యులు, ట్రైని మహిళా కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఏర్పుమళ్ల వాసి



డల్లాస్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో ఏర్పుమళ్ల గ్రామానికి చెందిన సుధీర్‌గౌడ్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 8): తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డిని బొంరాస్‌పేట్ మండలంలోని ఏర్పుమళ్ల గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్ తనయుడు సుధీర్‌గౌడ్ కలిశారు. డల్లాస్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధీర్‌గౌడ్ మాట్లాడుతూ సీఎం సొంత నియోజకవర్గానికి చెందిన తాను సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం సంతోషంగా ఉందని తెలిపారు.

# పిఆర్‌టీయు సభ్యత్వ నమోదు

- ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం
- పిఆర్‌టీయు యూనియన్ నాయకులు పురుషోత్తం రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః పిఆర్‌టీయు యూనియన్ తాండూర్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంపాదక వర్గ సభ్యులు బాకారం జైపాల్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. రవికుమార్, జినుగుర్తి ప్రధానోపాధ్యాయులు మృత్యుంజయ స్వామి ,వైద్యనాథ్ ,జిల్లా ఉపాధ్యక్షులు జట్టూర్ శ్రీనివాస్ పిఆర్‌టీయు యూనియన్ నాయకులు సీనియర్ నాయకులు నాగప్ప జిల్లా కార్యదర్శి హుస్సేన్ మండల కార్యవర్గ సభ్యులు బాల్ రాజ్ ఎం.బాల్ రాజ్, దస్తప్ప, యాదయ్య పాల్గొన్నారు. అల్లపూర్, జున్నుగుర్తి జిల్లా పరిషత్తు హై స్కూల్,యుపిఎస్ కొత్ల పూర్, మల్కపూర్ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఎల్లవేళలా పిఆర్టి యూనియన్ పోరాడుతుందని పేర్కొన్నారు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు లకు పిఆర్టియు యూనియన్ తరపున సన్మానించడం జరిగింది అని తెలిపారు.

# సకాలంలో ధ్రువపత్రాలను అందజేస్తాం

- అన్నదాతల సమస్యలను పరిష్కరిస్తాం
- కుల్కచర్ల తాసిల్దార్ మురళీధర్



కుల్కచర్లతాసిల్దార్ మురళీధర్

కుల్కచర్ల మేజర్ న్యూస్(ఆగస్టు 08)ః మండల పరిధిలోని గ్రామాలలో రైతు సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ మురళీధర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... పాఠశాలలో కళాశాలలో ప్రారంభమైనందు వలన విద్యార్థిని విద్యార్థులకు అవసరమయ్యే కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం నివాస ధ్రువీకరణ పత్రం వివిధ సర్టిఫికెట్ల కోసం విద్యార్థిని విద్యార్థులు వారి సంబంధికులు కార్యాలయంకు సిబ్బంది విరామం లేకుండా పని చేస్తున్నారని మండల ప్రజలు కూడా కార్యాలయం సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా అన్నదాతల సమస్యలు ధరణి సమస్యలను కూడా సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజలు రెవెన్యూ సమస్యలుతమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయంసీనియర్అసిస్టెంట్ సీనప్ప,ఆర్ఐలు ఖాజా, రవీందర్ చారి, రెవిన్యూసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు సబ్-రిజిస్టర్ పై ఎందుకు ఇన్ని కుట్రా, కుతంత్రాలు

- డాక్యుమెంట్ రైటర్స్ ఎందుకు కుతంత్రాలకు పాల్పడుతున్నారు
- ఎమ్మెల్యే నిజాయితీగా విచారించాలి
- డిమాండ్ చేస్తున్న పలువురు



తాండూరు సబ్ రిజిస్టర్ కార్యాలయం

తాండూరు మేజర్ న్యూస్ (ఆగస్ట్ 08)ః వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ రిజిస్టర్ పై డాక్యుమెంట్ రైటర్స్ కొందరు కుట్రా, కుతంత్రాలకు పాల్పడడంతో సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తాండూరులోని డాక్యుమెంట్ రైటర్స్ రెండు రోజుల నుంచి తమతమ కార్యాలయాలు మూసివేశారు. రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వెళ్లకుండా, ఎక్కడికక్కడే అడ్డుపడుతున్నారు. తాజాగా బుధవారం, గురువారం నాడు మెజారిటీ డాక్యుమెంట్ రైటర్స్ తమ కార్యాలయాలను మూసుకొని రాజకీయ నేతల చుట్టూ చక్కర్లు కొట్టారు. అసలు విషయానికి వెళ్తే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయడానికి సబ్ రిజిస్టర్ ఒప్పుకోలేదు. వారం రోజుల క్రితం కొత్తగా వచ్చిన పూర్య నాయక్ అనే సబ్ రిజిస్టర్ అక్రమాలు కలిగి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఫైల్ లను పక్కకు పెట్టారు. దింతో డాక్యుమెంట్ రైటర్స్ రెచ్చిపోయి ఏకంగా బెదిరింపులకు దిగారు. మేము డాకుమెంట్స్ తయారు చేస్తేనే రిజిస్ట్రేషన్‌లు అవుతాయి కదా అనే ధీమాతో కొందరు రెచ్చిపోయి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇంతటితో ఆగకుండా గురువారం ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి కొన్ని సమస్యలు తెచ్చారు. ఎమ్మెల్యే ఆచితూచి వ్యవహరించి అన్ని కోణాల్లో తెలుసుకొని న్యాయం జరిగేటట్టు చూస్తానని తరువాత మాట్లాడదాం సాయంత్రం రండీ అని వెళ్లిపోయారు. అదే రీతిలో డాక్యుమెంట్ రైటర్స్ మళ్ళీ నిన్న రాత్రిపూట ఎమ్మెల్యేను కలిశారు. మొత్తం మీద కొందరు డాక్యుమెంట్ రైటర్స్ ప్రవర్తిస్తున్న తిరుపట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఔట్ లు లేని భూములు, ఇతర గొడవలు కలిగి ఉన్న భూములను రిజిస్ట్రేషన్ లు చేయకూడదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. వీటిని కొందరు నిబంధనలు పట్టించుకోకుండా సబ్ రిజిస్టర్‌పై ఒత్తిడ్లు తెస్తూ అన్ని రకాల రిజిస్ట్రేషన్ లు చేయాలని డిమాండ్ చేయడంతో సబ్ రిజిస్టర్ ససేమిరా అనడంతో కొందరు ఆందోళనకు దిగారు. ఇష్టమైన రీతిలో నిబంధనలకు వ్యతిరేకంగా రిజిస్ట్రేషన్ లు చేయాలని డిమాండ్ చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాండూరులో గతంలో కూడా అడ్డదిడ్డమైన రిజిస్ట్రేషన్ లు కొందరు సబ్ రిజిస్టర్ లు చేయడం తో కొందరు పనిష్మెంట్ లకు గురి కావడం, కొందరు ఏసీబీ కి చిక్కుకొని జైలు పాలయ్యారు. వాటిని దృష్టిలో పెట్టుకొని కొత్తగా వచ్చిన సబ్ రిజిస్టర్ లు అన్ని కోణాల్లో ఆలోచిస్తూ ముందుకు సాగుతున్నారు. కొందరు డాక్యుమెంట్ రైటర్స్ బ్రోకర్స్‌గా తయారై తమతమ రీతిలో పైరవులు చేస్తున్నారు. ఇలాంటి పైరవుల కారులకు బ్రేక్ పెట్టాలని పలువురు కోరుతున్నరు. ఇదిలా వుండగా తాండూరు సబ్ రిజిస్టర్ పూర్య నాయక్ ను సూర్య దినపత్రిక ప్రతినిధి మాట్లాడుతూ పలు వివరాలు రాబట్టారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేయడం లేదని దాంతో కొందరు పని కట్టుకొని రకరకాలుగా వ్యవహరిస్తున్నారు అని ఆయన అన్నారు. ఎన్ని రకాలుగా వారు కుట్రలు పన్నినా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ముందుకు వెళ్లానని,నిబంధనల మేరకు నడుచుకుంటానని ఆయన తెలిపారు. ఈ రెండు రోజుల్లో కూడా కొన్ని డాకుమెంట్స్ లను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతిఒక్కరు నిబంధనల మేరకు నడుచుకుంటూ సహకరించాలని ఆయన కోరారు.

# కీసర ప్రభుత్వ పాఠశాలకు అభినందన

- అధ్యాపక బృందాన్ని పుష్ప గుచ్ఛం అందించి సన్మానించిన న్యాయవాది బోడ శ్రీనివాస రావు




కీసర,మేజర్ న్యూస్:10 వ తరగతి ఫలితాలలో కీసర మండలంలో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాల అధ్యాపక బృందాన్ని న్యాయవాది బోడ శ్రీనివాస రావు పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. శుక్రవారం పాఠశాల అసెంబ్లీ సమయంలో విచ్చేసిన న్యాయవాది బోడ శ్రీనివాస్ రావు తాను ప్రభుత్వ పాఠశాల చిర్యాల్ గ్రామంలోనే విద్యను అభ్యసించానని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాల అంటే చాలా మందికి చాలా చిన్న చూపుగా అనిపిస్తుందని కానీ కలెక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, పోలీసులు, రాజకీయ నాయకులు ఇలా ఎందరో ఇక్కడ విద్యను అభ్యసించిన వారేనని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఓ సంకల్పం, పోటీతత్వం నేర్పించాలానే ఆలోచనతో 10వ పరీక్షల ఫలితాల్లో కీసర మండలంలో అత్యధిక ఫలితాలు సాధించే పాఠశాలకి 10వేల నగదు బహుమతి ప్రతి యేడు ఇస్తానని ఆయన తెలియజేశారు. కీసర పాఠశాలకు ఆ నగదును ఆగస్టు 15న అందించి దాంతో పాటు ట్రోఫీని సైతం అందిస్తానని తెలియజేశారు. కాగా ట్రోఫీ ప్రతియేడు మండలంలో ఏ పాఠశాల అత్యధిక ఫలితాలు సాధిస్తే వారికి వెళు తుందని కాబట్టి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ తో పోటీ పడేలా తయారు చేయాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. నగదు బహుమతి మరియు అవార్డు ప్రకటించడం పట్ల కీసర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రే గణేష్, యువ నాయకులు సుమన్ బన్నీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కీసర పి.హెచ్.సీ ని సందర్శించిన తమిళనాడు బృందం

- వైద్య ఆరోగ్య సేవలందిస్తున్న తీరు పరిశీలన





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 08)ః తమిళనాడు వైద్య ఆరోగ్య శాఖ అధికారుల బృందం అదనపు ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో గురువారం కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించింది. వివిధ అంశాలను బృందం పరిశీలించింది. ఇందులో, ముఖ్యంగా, ప్రాథమిక సంరక్షణ తీరును, నాణ్యత ప్రమాణాలను, డిజిటల్ హెల్త్ అప్లికేషన్స్ అమలు , రోగులకు ఆహార ఏర్పాట్లు తీరును, రోగి సంతృప్తి, సంరక్షణ, పారిశుధ్యం, పరిశుభ్రత విధానాలతో సహా, సేవల నిర్వహణ ను బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా బృందం తమ విలువైన సూచనలను అందించింది. ఇందులో, మేడ్చల్ జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి.రఘునాథ స్వామి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్: సత్యవతి, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారిడా: సరస్వతి,జిల్లా ఎం.డి.సి కార్యక్రమ అధికారిడా. మల్లీశ్వరి,జిల్లా నాణ్యత మేనేజర్ సురేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డాక్టర్: సౌందర్యలత, డాక్టర్: సుష్మ, బస్తీ దవాఖాన వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలను నాటాలి పర్యావరణాన్ని పరిరక్షించాలి

- దేవర యాంజాల్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలను నాటిన మున్సిపల్ స్పెషలాఫీసర్, విద్యార్థులు



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 08) : పాఠశాలల ఆవరణలో, ఇళ్ళ పరిసరాల్లో విద్యార్థులు బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ స్పెషలాఫీసర్ (డిఎండబ్ల్యుఓ) వాణి పిలుపు నిచ్చారు. గురువారం నాల్గో రోజు తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్లో, పోతాయిపల్లిలో మున్సిపల్ స్పెషలాఫీసర్ వాణి, మున్సిపల్ కమీషనర్ వెంకటగోపాల్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పోతాయిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో, దేవరయాం జాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మున్సిపల్ స్పెషలా పీషర్ వాణి, జాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మున్సిపల్ స్పెషలాపీషర్ వాణి, కమీషనర్ వెంకటగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా మొక్కలను నాటి నీరు పోశారు. అలాగే ఆ పాఠశాలల గదులలో, ఆవరణలో చెత్త, చెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేశారు. ఆనంతరం ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మున్సిపల్ స్పెషలాఫీసర్, కమీషనర్ లు పర్యావరణ పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, మొక్కలు నాటుట, కుక్క కాటు నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రతలపై పలు సూచనలు చేస్తు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈఈ సునీత, మేనేజర్ శ్రావణ్ కుమార్, ఆర్ఐ భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్కలెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వచ్ఛదనం-పచ్చదనం చేపట్టాలి





శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఆగస్టు 08) : ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వచ్ఛదనం పచ్చదనం లో భాగస్వాములు కావాలని శామీర్ పేట మండల ప్రత్యేక అధికారి సైదులు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని మజీద్ పూర్ లో సచ్చదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వచ్ఛదనం, పచ్చదనాన్ని చేపట్టాలని, ఇందులో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఎక్కడ కాలి స్థలం ఉంటే అక్కడ అధికంగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ ను వేయించారు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వినూత్న, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, పశు వైద్యుడు, పంచాయతీరాజ్ ఏఈ, ఏపిఎం, ఆర్ ఐ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.